# ఉద్విగ్న క్షణం

**దేశ్‌కీ నేతను చూసేందుకు కదిలిన చింతమడక జనం**

- ఎర్రవల్లిలోని నివాసానికి తొమ్మిది బస్సుల్లో వెళ్లిన 540 మంది
- పెద్ద ఎత్తున జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదాలు
- మార్మోగిన ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం


చింతమడక గ్రామస్తులకు అభివాదం చేస్తున్న గులాబీ నేత కేసీఆర్

సిద్దిపేటరూరల్/మర్కూక్, డిసెంబర్ 6: కేసీఆర్‌ను చూసేందుకు ఎర్రవల్లికి బుధవారం సీఎం కేసీఆర్ సొంత గ్రామం చింతమడక గ్రామస్తులు 9 బస్సుల్లో 540 మంది తరలివెళ్లారు. తన స్వగ్రామం నుంచి ప్రజలు వచ్చారనే విషయం తెలుసుకున్న కేసీఆర్ నివాసం నుంచి బయటకు వచ్చి గ్రామస్తులకు చేతులెత్తి నమస్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుంచి జై కేసీఆర్.. దేశ్ కీ నేత అనే నినాదాలు హోరెత్తాయి. మళ్లీ సీఎం కావాలని నినదించారు. సార్ మా సీఎం మీరే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కేసీఆర్ వెంట మాజీ మంత్రి హరీశ్‌రావు, తదితర నాయకులు ఉన్నారు.


దుర్గామాతను దర్శించుకున్న మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి

## వనదుర్గా మాతను దర్శించుకున్న మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి

పాపన్నపేట, డిసెంబర్ 6: ఏడుపాయల వన దుర్గా మాతను మెదక్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఏడుపాయల ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమయంలో ఆలయ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఈవో మోహన్ రెడ్డి, పూజారులు పార్థివ్ శర్మ, రాజేశ్ శర్మ, రాజశేఖర్ శర్మ, ఆలయ సిబ్బంది లక్ష్మీనారాయణ, యాదగిరి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శరత్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సంగారెడ్డి కలెక్టర్ శరత్

సంగారెడ్డి కలెక్టరేట్, డిసెంబర్ 6: జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సంగారెడ్డి కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మాధురితో కలిసి వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, సహకార, పౌర సరఫరాల శాఖల అధికారులు, రవాణా కాంట్రాక్టర్లు తదితరులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎక్కువ సంఖ్యలో టార్పాలిన్లు ఇవ్వాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోళు కేంద్రాల ఇన్‌చార్జిలు, అధికారులు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఎలాంటి పొరపాట్లు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రోజువారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో 196 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 26,423 మంది రైతుల నుంచి 1,44,393 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు తెలిపారు. 19,532 మంది రైతులకు రూ.236.76 కోట్లను చెల్లించామన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్డీవో శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు, డీసీవో ప్రసాద్, డీఎస్‌వో వనజాత, సివిల్ సప్లయిస్ డీఎం సుగుణాబాయి, ఏపీఎంలు, డీపీఎంలు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఫ్యాక్టరీని ప్రారంభిస్తున్న హఫెల్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ఫ్రాంక్ ష్లోడె, ఐజీ ఏఆర్ శ్రీనివాస్

## సుల్తాన్‌పూర్‌లో పానెలుక్స్ ఫ్యాక్టరీ ప్రారంభం

**100 శాతం పర్యావరణ హితమైన మాడ్యులార్ కిచెన్ ఉత్పత్తుల తయారీ**

అమీన్‌పూర్, డిసెంబర్ 6: అమీన్‌పూర్ మండలపరిధిలోని సుల్తాన్‌పూర్‌లో ఉన్న మెడికల్ డివైసెస్ పార్క్‌లో పానెలుక్స్ ఫ్యాక్టరీని బుధవారం ప్రారంభించారు. ఉడెకొరినా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ అనుబంధ సంస్థ అయిన కుసుమహార ఎంటర్‌ప్రైజెస్‌తో కలిసి ఈ ఫ్యాక్టరీని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో హఫెల్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ఫ్రాంక్ ష్లోడె, తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ ఐజీ ఏఆర్ శ్రీనివాస్, హఫెల్ సౌత్ ఆసియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీలేశ్‌డేవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పానెలుక్స్ ఫ్యాక్టరీలో 100శాతం పర్యావరణ హితమైన ఉత్పత్తులను తయారు చేస్తామని తెలిపారు. గ్రీన్ మాడ్యులార్ కిచెన్ ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు చెప్పారు. ఆటోమేటెడ్ యంత్రాలతో కిచెన్, వార్డ్ రోబ్‌లు, ఆఫీస్ ఫర్నిచర్‌ను పూర్తిగా పర్యావరణ హితమైన మార్గాల్లో ఉత్పత్తి చేయనున్నట్లు తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ఉత్పత్తులను రూపొందించి అందజేయనున్నట్లు వివరించారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

## అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

- జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, డిసెంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని యువత ఉన్నత చదవులతో మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పలు పార్టీల నాయకులు, స్వచ్ఛద సంస్థలు, యువజన సంఘుల వారు పూలమాల వేసి నివార్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన ఉండాలి

**ఇల్లినోస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్**

రామచంద్రాపురం, డిసెంబర్ 6: ఆరోగ్యంపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని ఇల్లినోస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, డాక్టర్ విజయ్ ఎల్దండి అన్నారు. తెల్లాపూర్‌లోని అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ(అస్క్) ఆధ్వర్యంలో ఆరోగ్య పరిరక్షణ కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ విజయ్ మాట్లాడుతూ దేశంలో 12శాతం మంది ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు తెలియదన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు చిట్కాలను తెలుసుకోవడంతోపాటు పాటించాలని సూచించారు. అనంతరం అస్క్ సొసైటీ ఫౌండర్ సత్తయ్య, డైరెక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ కౌన్సిలర్ భరత్ కుమార్తె కౌసాంభి మొదటి పెట్టినరోజు సందర్భంగా అస్క్ కేంద్రంలో ఆరోగ్య పరిరక్షణ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అస్క్ సొసైటీ విద్యతోపాటు ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నదన్నారు. ప్రతి ఐదు వందల కుటుంబాలకు ఒక ఆరోగ్య కార్యకర్తను ఏర్పాటు చేసి పదిహేను రోజులకు ఒకసారి అందరి ఇండ్లకు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటారని తెలిపారు. సమాజానికి తమవంతు సేవ చేయాలనే ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని ఫౌండర్ కొల్లూరి సత్తయ్య, కౌన్సిలర్ కొల్లూరి భరత్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ ధర్మకారి రామకిషన్, అస్క్ ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఇల్లినోస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, డాక్టర్ విజయ్ ఎల్దండి, పక్కన సొసైటీ ఫౌండర్ కొల్లూరి సత్తయ్య


సిద్దిపేటరూరల్: ఎమ్మెల్యే హరీశ్‌రావుతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

## హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేతలు

సిద్దిపేటరూరల్, డిసెంబర్ 6: సిద్దిపేట రూరల్ మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు బుధవారం ఎమ్మెల్యే హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. హరీశ్‌రావును కలిసిన వారిలో సిద్దిపేట రూరల్ మండల ఎంపీపీ శ్రీదేవీరాంచందర్‌రావు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీహరిగౌడ్, వైస్‌ఎంపీపీ యాదగిరి, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ రూరల్ మండలం అధ్యక్షుడు ఎర్ర యాదయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాంచందర్‌రావు తదితరులు ఉన్నారు.

## హరీశ్‌రావును కలిసిన జడ్పీటీసీలు


హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీలు

గజ్వేల్, డిసెంబర్ 6: మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యుడు తన్నీరు హరీశ్‌రావును బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గజ్వేల్, జగదేవ్‌పూర్, వర్గల్, మర్కూక్ మండలాలకు చెందిన జడ్పీటీసీలు పంగ మల్లేశం, సుధాకర్‌రెడ్డి, బాలమల్లు, మంగమ్మరామచంద్రం తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గజ్వేల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అరుణాభూపాల్‌రెడ్డి, వాసీం ఖాన్, గజ్వేల్ నర్సింహులు, ఆర్‌కే శ్రీను, తుమ్మ నర్సింహులు, శ్రవంతీశ్రీనివాస్, ఇస్తారి తదితరులున్నారు. అనంతరం వీరంతా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## హరీశ్‌రావుకు శుభాకాంక్షలు


మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కార్పొరేటర్ అంజయ్య

రామచంద్రాపురం, డిసెంబర్ 6: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి దంపతులు, ఆర్సీపురం మాజీ కార్పొరేటర్ అంజయ్య శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు కృష్ణకాంత్, సురేశ్, శ్రీను, రమేశ్, ఐలేశ్, ప్రమోద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## హరీశ్‌రావును కలిసిన మనోహర్‌గౌడ్

సంగారెడ్డి, డిసెంబరు 6: మాజీ మంత్రి హరీశ్‌రావును మాజీ జడ్పీటీసీ మనోహర్‌గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికెళ్లి సంగారెడ్డిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేశామని, హరీశ్‌రావుకు ఇచ్చిన మాట నిలబెట్టున్నామని మనోహర్‌గౌడ్ తెలిపారు.


హరీశ్‌రావుతో మాజీ జడ్పీటీసీ మనోహర్‌గౌడ్